# మనం



# మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల,
నారాయణ పేట, వనపర్తి



బుధవారం । 1 । ఏప్రిల్ । 2026 పేజీలు: 11




## నేటి నుండి తెలంగాణ అమర్నాథ్ యాత్ర

# సలేశ్వరం జాతర

- ప్రభుత్వ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- ఆదివాసి చెంచు గిరిజనులే లింగమయ్య పూజారులు
- వెయ్యి అడుగుల ఎత్తు నుంచి దూకే జలపాతం
- 300 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- జాతరకు వచ్చే భక్తులకు ప్లాస్టిక్ పై నిషేధం
- నల్లమల్ల అడవిలో నిబంధనలు అక్రమ ఇస్తే చర్యలు తప్పవు అటవీశాఖ హెచ్చరిక



˘ల్లమల్ల అటవీ ప్రాంతం అనేక శివాలయ క్షేత్రాలకు పుట్టినిల్లు, కొండల గుట్టల మధ్యన శివ క్షేత్రాలకు నిలయమై. భక్తుల చేత ఆయా సందర్భాలలో పూజలు అందుకుంటున్న శైవ క్షేత్రాలు అనేకం. రాష్ట్రంలో అతిపెద్ద ఆదివాసీల జాతర సమ్మక్క సారక్క, రెండవ జాతరగా సలేశ్వరం జాతర అని చెప్పవచ్చు. సమ్మర్క్క సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగితే.. సలేశ్వరం జాతర ప్రతి ఏడాది జరగడం విశేషం.

2



---

### ఏప్రిల్ 2న ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను

# విజయవంతంగా నిర్వర్తించాలి



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

2



### శ్రీశైలం నీటి కేటాయింపుపై

# స్పష్టమైన హెచ్చరిక




- దిగివచ్చిన ఏపీ జెన్కో అధికారులు
- నిలిచిన శ్రీశైలం కుడి జల విద్యుత్ ఉత్పత్తి


2

# నేటి నుండి తెలంగాణ అమర్నాథ్ యాత్ర

# సలేశ్వరం జాతర



- ప్రభుత్వ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- ఆదివాసి చెంచు గిరిజనులే లింగమయ్య పూజారులు
- వెయ్యి అడుగుల ఎత్తు నుంచి దూకే జలపాతం
- 300 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- జాతరకు వచ్చే భక్తులకు ప్లాస్టిక్ పై నిషేధం
- నల్లమల్ల అడవిలో నిబంధనలు అక్రమ ఇస్తే చర్యలు తప్పవు అటవీశాఖ హెచ్చరిక



అచ్చంపేట మార్చి 31 (మనం న్యూస్): నల్లమల్ల అటవీ ప్రాంతం అనేక శివాలయ క్షేత్రాలకు పుట్టినిల్లు, కొండల గుట్టల మధ్యన శివ క్షేత్రాలకు నిలయమై. భక్తుల చేత ఆయా సందర్భాలలో పూజలు అందుకుంటున్న శైవ క్షేత్రాలు అనేకం. రాష్ట్రంలో అతిపెద్ద ఆదివాసీల జాతర సమ్మక్క సారక్క, రెండవ జాతరగా సలేశ్వరం జాతర అని చెప్పవచ్చు. సమ్మక్క సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగితే.. సలేశ్వరం జాతర ప్రతి ఏడాది జరగడం విశేషం. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధిలోని నల్లమల్ల లోతట్టు అటవీ ప్రాంతం లో కొండలు, కోనలు, రెండో ఎత్తయిన గుట్టలు సరికల మధ్యన వెలిసిన సలేశ్వరం శివలింగయ్యను దర్శించుకోవాలంటే సాహసోపేతమైన యాత్ర చేయాల్సి ఉంటుంది. లింగమయ్య కింద సుమారు వెయ్యి అడుగుల ఎత్తు నుండి జలపాతాన్ని తాకిన భక్తులు, భక్తి పారవశ్యంతో గుండం వద్ద పూజలు చేస్తారు. దక్షిణ భారతదేశంలో తెలంగాణ అమర్నాథ్ యాత్రగా ప్రసిద్ధి చెందిన ఈ యాత్రను, వయస్సు లేదా లింగ భేదం లేకుండా, రాష్ట్రం నలుమూలల నుండి మరియు రెండు తెలుగు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు, ప్రకృతి ప్రేమికులు సందర్శిస్తారు. ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమి రోజున, లక్షలకు పైగా భక్తులు శివనామ జపంతో ఈ యాత్రను సందర్శిస్తారు. కాళేశ్వరం జాతర ఉత్సవం ఏప్రిల్ 1 నుండి 3 వరకు జరుగుతుంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎక్కువ మంది భక్తులు శాలేశ్వరం జాతర ఉత్సవానికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. వన్యప్రాణులకు ముప్పు వాటిల్లకుండా ప్లాస్టిక్కు నియంత్రించడానికి అటవీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

**నల్లమల్ల సలేశ్వరం లింగమయ్య ఆలయ చరిత్ర..**

నాగార్జున కొండలో బయటపడిన ఆధారాలను బట్టి ఇక్ష్వాకుల కాలం క్రీస్తు శకం 360 కాలపు నిర్మాణాలు లింగమయ్య గుడికి ఏర్పాటుచేసిన ఇటుకలను బట్టి అర్థమవుతుంది. అలాగే గర్భగుడి ముఖద్వారం నాటి విష్ణు కుండీల శిలాఫలకం ఉన్నది. ఆలయాన్ని ద్వారానికి కుడివైపున వీరభద్రుడు దక్షకుడి విగ్రహాలు, ఎడమవైపున రెండు సిద్ధ విగ్రహాలు ఉన్నాయి. ఆలయానికి ముందు భాగంలో 10 అడుగుల క్రింద సలేశ్వరం గుండం వుంది.

**వస్తున్నాం లింగమయ్య శివ నామాలతో స్వరముతో నల్లమల్ల దద్దరిల్లేలా యాత్రను..**

నల్లమల్ల కొండల్లో కోనల్ల మధ్యన వెలిసిన లింగమయ్య స్వామిని దర్శించుకునేందుకు కాలినడకన సుమారు 4 కి.మీ. కొండలు గుట్టలను ఎక్కుతూ, దిగుతూ లోయల సరికలకుండా భక్తులు వస్తున్నాం.. వస్తున్నాం... లింగమయ్య, హర హర శంభో శంకర అంటూ భక్తులు గొంతు ఎత్తుతూ కొండల మధ్యన శివనామ స్వరంతో వరులు దద్దరిల్లేలా యాత్రను కొనసాగిస్తారు.

**నల్లమల్ల అడవుల్లో సాహసం చేసే సల్లేశ్వరం యాత్ర...**

చైత్ర మాసం పౌర్ణమి సందర్భంగా నల్లమల్ల అడవుల్లో కొలువుదీరిన శివలింగయ్యను దర్శించుకునే యాత్ర అమరనాథ్ ను తలపించేలా ఈ యాత్ర ఉంటుంది. అమరనాథ్ యాత్ర మంచు కొండలలో కొనసాగితే ఈ యాత్ర మాత్రం అడవులు, కొండలు, గుట్టలు, లోయలు మార్గంలో కొనసాగుతది. స్వామిని దర్శించుకునే సమీప ప్రదేశంలో రెండు గుట్టల మధ్యన ఇరుకైన బాటలో భక్తులు సాహసోపేతంగా నడుస్తూ అలసిపోయిన భక్తులకు గుండం వద్దకు చేరుకోగానే సుమారు వెయ్యి అడుగుల ఎత్తు నుండి దూకే జలపాతాన్ని తాకగానే కాలినడకన వచ్చిన బాధను మరిచిపోయి మైమరిపోతూ లింగమయ్య దర్శించుకుంటారు.

**నల్లమల్ల ఆదివాసి చెంచులే పూజారులు..**

సమ్మక్క సారలమ్మ జాతర లో ఆదివాసులే పూజారులు ఎలా ఉత్సవాలను కొనసాగిస్తారో.. నల్లమల్ల అడవి ప్రాంతంలో కొండల మధ్యన వెలిసిన సలేశ్వరం లింగమయ్య జాతర వద్ద కూడ నల్లమల్ల ఆదివాసి చెంచులే పూజారులుగా కొనసాగుతున్న ఆనవాయితీ కొనసాగుతుంది.

**సలేశ్వరం యాత్ర ఎల్లాలంటే**

సలేశ్వరం లింగమయ్యను దర్శించుకోవడానికి, నాగర్కర్నూలు జిల్లాలో ఒక మార్గం లింగాల మండలంలోని అప్పాయపల్లి గ్రామం మీదుగా 30 కిలోమీటర్ల కాలినడకన వెళ్ళాలి.. మరొక మార్గం శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు గ్రామానికి చేరుకోవడం. అక్కడి నుండి, సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫరాహాబాద్ కూడలి నుండి, 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాంపూర్ పెంటకు వాహనంలో చేరుకోవచ్చు. అక్కడి నుండి, లింగమయ్యను దర్శించుకోవడానికి కొండలు, గుట్టలు, లోయలను దాటుకుంటూ నాలుగు కిలోమీటర్ల సాహసోపేతమైన ప్రయాణం చేయాలి.



**సలేశ్వరం యాత్రకు ఆర్టిసి ప్రత్యేక బస్సులు**

సలేశ్వరం జాతర వేడుకలకు భక్తుల సౌకర్యార్థం ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల నుంచి కాకుండా నల్గొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడవనున్నాయి. ఈ బస్సులు రాంపూర్ పేట వద్దకు మాత్రమే చేరుకుంటాయి. అక్కడ నుండి భక్తులు కాలినడకతో 4 కి.మీ పాదయాత్ర చేసి.. అక్కడ అన్నదానంలో పాల్గొని గుట్టల్లో మరో నాలుగు కి.మీ వరకు వెళ్లి సలేశ్వరం లింగమయ్యను దర్శించుకుంటారు.

**నల్లమల్ల అడవుల్లో సలేశ్వరం జాతరకు భారీ బందోబస్తు..**

సలేశ్వరం జాతర వేడుకలకు లక్షలాది భక్తులు వస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, అడవి శాఖ సమన్వయంతో పెద్ద మొత్తంలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలీస్ శాఖ నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు , డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో 300 మంది భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు ఇటీవల నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ ఏర్పాట్లు చేయాలని.. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీరు, వైద్యం, శానిటేషన్ తదితర సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ జాతర ఏర్పాట్లకు రెవెన్యూ, అటవీశాఖ, పోలీస్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారుల సమన్వయంతో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

**ఫారెస్టు శాఖ ఆధ్వర్యంలో సలేశ్వరం జాతర రూట్ మ్యాప్ ఏర్పాటు**

నల్లమల్ల ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన సలేశ్వరం జాతర వచ్చే భక్తులకు ఏ విధంగా వెళ్లాలి అనే దానిపై ఫారెస్ట్ అధికారులు సలేశ్వరం జాతర యొక్క రూట్ మ్యాప్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రూట్ మ్యాప్ ద్వారా భక్తులు సరైన మార్గంతో సలేశ్వరం లింగమయ్య స్వామి దర్శనము చూసుకోవడం జరుగుతుందని భావించడం జరిగింది.

# శ్రీశైలం నీటి కేటాయింపు పై స్పష్టమైన హెచ్చరిక

- దిగివచ్చిన ఏపీ జెన్కో అధికారులు
- నిలిచిన శ్రీశైలం కుడి జల విద్యుత్ ఉత్పత్తి

అచ్చంపేట మార్చి 31(మనం న్యూస్): నాగర్ కర్నూల్ మరియు వనపర్తి జిల్లాల్లో సాగునీరు, త్రాగునీరు (మిషన్ భగీరథ)కు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరిన తమ విజ్ఞప్తికి స్పందిస్తూ శ్రీశైలం కుడి జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసిన ఏపీ జెన్కో అధికారులు, ప్రభుత్వానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం గాంధీభవన్లో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణా నది జలాల వినియోగం విషయంలో కృష్ణా రివర్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం నీటి కేటాయింపులు జరగాల్సిన అవసరం ఉందన్నారు. పైప్రాంతాల్లో నీటి నిల్వలు తగ్గిపోతున్న నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగితే దిగువ ప్రాంతాలైన నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలకు సాగునీరు, త్రాగునీరు సరఫరా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీరు అందించడంలో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అలాగే రైతులకు సాగునీరు నిరంతరంగా అందేలా చూడాలని డాక్టర్ వంశీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.



# ఏప్రిల్ 2న ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వర్తించాలి....

**– రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క....**




ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 31 (మనం బ్యూరో): ఏప్రిల్ 2వ. తేదీన గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక పై సమీక్షించారు. మంగళవారం

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ..., గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు రాష్ట్ర ప్రభుత్వ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ పరిధిలో వార్డు సభలను విజయవంతంగా నిర్వర్తించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల మధ్యలోకి తీసుకువెళ్లి ప్రజలందరికీ వివరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి గ్రామసభ, వార్డు సభకు ప్రజా ప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్దిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలన్నారు. దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. ప్రగతి ప్రణాళిక కోసం గ్రామ స్థాయి, వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించాలన్నారు. గ్రామం, వార్డులో ఉన్న సమస్యలను గుర్తించాలని, పరిష్కారాలపై చర్చించాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ఇప్పటిదాకా చేపట్టిన పనులు, పురోగతి అంశాల వారీగా ఎన్ని పెండింగ్ ఫైళ్లు పరిష్కరించారో వివరించాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లాలో గ్రామ సభల నిర్వహణకు పకడ్బందీగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం,

షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహణ,

వీడియో కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి కి తెలిపిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం ఏప్రిల్ 2వ. తేదీన నాగర్ కర్నూల్ జిల్లాలోని 461 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, 4 మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో



కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉప ముఖ్యమంత్రికి వివరిస్తూ..., నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో నిర్వహించే గ్రామ సభలకు సర్పంచ్, మున్సిపాలిటీలో చైర్ పర్సన్, ఉప సర్పంచ్, వైస్ చైర్ పర్సన్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పెద్దలు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత రైతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను, వివిధ పథకాల లబ్ధిదారులు హాజరయ్యేలా అధికారుల ద్వారా ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికను జిల్లా లో సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నట్టు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలు భాగంగా నిర్వహించే గ్రామ సభల ఈ సందర్భంగా వివరించారు. గ్రామ సభలకు అవసరమైన ఏర్పాట్లతో పాటు ప్రభుత్వం ఆమోదించిన ఫ్లెక్సీల ఏర్పాట్లు, షామియానాలు, త్రాగునీరు, ఎల్ఈడి, సౌండ్ సిస్టం, తెలంగాణ జాతీయ గీతం, ప్రజా ప్రతినిధుల ఆహ్వానాలు, విఐపిల హాజరు తదితర అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అత్యవసర ఏర్పాట్లతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నూతన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా అంగన్వాడీల నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని నూతనంగా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ భీమ రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగ విద్యార్థినీలకు ద్విచక్ర వాహనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ నూతన పథకాలను ప్రజలందరికీ గ్రామ సభలో వివరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు జీవి శ్యాం ప్రసాద్ లాల్, అమరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ దేవా సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీశైలం నీటి కేటాయింపు పై స్పష్టమైన హెచ్చరిక

**– దిగివచ్చిన ఏపీ జెన్కో అధికారులు**

**– నిలిచిన శ్రీశైలం కుడి జల విద్యుత్ ఉత్పత్తి**

అచ్చంపేట మార్చి 31(మనం న్యూస్): నాగర్ కర్నూల్ మరియు వనపర్తి జిల్లాల్లో సాగునీరు, త్రాగునీరు (మిషన్ భగీరథ)కు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరిన తమ విజ్ఞప్తికి స్పందిస్తూ శ్రీశైలం కుడి జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసిన ఏపీ జెన్కో అధికారులు, ప్రభుత్వానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం గాంధీభవన్లో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణా నది జలాల వినియోగం విషయంలో కృష్ణా రివర్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం నీటి కేటాయింపులు జరగాల్సిన అవసరం ఉందన్నారు. పైప్రాంతాల్లో నీటి నిల్వలు తగ్గిపోతున్న నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగితే దిగువ ప్రాంతాలైన నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలకు సాగునీరు, త్రాగునీరు సరఫరా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీరు అందించడంలో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అలాగే రైతులకు సాగునీరు నిరంతరంగా అందేలా చూడాలని డాక్టర్ వంశీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

## రాగివేణు మృతి బాధాకరం

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి మార్చి 31 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన డిసిసి మాజీ జిల్లా కార్యదర్శి రాగి వేణు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రమాదవశాత్తు బాత్రూంలో కింద పడి మృతిచెందగా మంగళవారం ఆయన నివాసానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. రాగివేణు సతీమణి లక్ష్మి, కుమారులు చంద్రశేఖర్, అక్షయ్ కుమార్ లను ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా, పార్టీ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ చుక్క జయశ్రీ రాజు,బి.కృష్ణ, ఎస్ ఎల్ ఎన్ రమేష్, లక్కాకుల సతీష్, బ్రహ్మం చారి, వాకిటి ఆదిత్య, జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్, యాపర్ల రామ్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.








## రాజపేట వాసికి నాంపల్లి కోర్టులో అరుదైన గుర్తింపు

**-అభినందనలు తెలిపిన బాల్యమిత్రుడు విట్టా శశివర్ధన్ రెడ్డి.**

వనపర్తి మార్చి 31 (మనం ప్రతినిధి) వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన యువ న్యాయవాది బాలరాజు గౌడ్ కు అరుదైన గుర్తింపు లభించింది. హైదరాబాద్ నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఓ మారుమూల ప్రాంతం నుంచి వెళ్లి హైదరాబాద్ లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో తన స్వగ్రామమైన రాజపేట తో పాటు వనపర్తి జిల్లా కేంద్రంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. అలాగే బాలరాజు గౌడ్ బాల్యమిత్రుడు విట్టా శివర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## న్యాయవాదులకు రక్షణ చట్టం కవచం లాంటిది

**-వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్.**

వనపర్తి మార్చి 31 (మనం ప్రతినిధి): న్యాయవాదులకు రక్షణ చట్టం కవచం లాంటిదని వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం అభినందనీయమని అన్నారు. న్యాయవాదులు ఎన్నో రోజుల నుంచి కోరుతున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం అందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబుకి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి లకు వనపర్తి బార్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. న్యాయవాదులపై వరుస దాడులు జరుగుతున్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును బిల్లును ప్రవేశపెట్టడం సంతోషకరమని అందరూ న్యాయవాదులకు ఇది శుభపరిణామం అని అన్నారు.న్యాయవాదుల రక్షణ చట్టం కావాలని అలంపూర్ బార్ సోసియేషన్ నుంచి న్యాయవాదులు పాదయాత్ర చేపడితే వారికి మద్దతుగా వనపర్తి న్యాయవాదులు సంఘీభావం తెలిపి కోర్టు వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు వచ్చి రక్షణ చట్టంతో పాటు మరికొన్ని వసతులను కల్పించినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వెంకటరమణ, న్యాయవాదులు మోహన్ కుమార్, తిరుపతయ్య గౌడ్, పురుషోత్తం,కొండా విజయభాస్కర్, షాకీర్ హుస్సేన్,భరత్ కుమార్, శ్రీనివాసులు, వేంకటాద్రి, ఫజల్, బాబా, తిరుపతయ్య, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతం చేయండి

**-ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో భాగంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు.**




వనపర్తి, మార్చి 31 (మనం న్యూస్): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలు, మున్సిపల్ వార్డు సభలను ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. సభలను నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గ్రామ, మున్సిపల్ సభల నిర్వహణపై మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలను పండగ వాతావరణంలో నిర్వహించాలని, ప్రజలు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేర్చాలని కలెక్టర్లకు ఆదేశించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ సభల్లో చదివి వినిపించాలని సూచించారు. కొత్తగా అమలు చేయనున్న ప్రమాద భీమా, పాఠశాలల్లో అల్పాహార పథకం, జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ ద్వారా గ్రామ పంచాయతీలకు అందించిన నిధులు, వాటి వినియోగంపై వివరాలు



వెల్లడించాలని ఆదేశించారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సభల నిర్వహణకు ఇప్పటికే అధికారులకు బాధ్యతలు అప్పగించి తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలు గ్రామ పంచాయతీలకు పంపినట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిపై ప్రజల సూచనలు స్వీకరించనున్నట్లు తెలిపారు.

గ్రామ, మున్సిపల్ వార్డు సభలకు ప్రజలు అధికంగా హాజరై తమ గ్రామ సమస్యలను వెల్లడించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈఓ యాదయ్య, సీపీఓ హరికృష్ణ, డీపీఓ రఘునాథ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 10వ తరగతి ప్రశ్నపత్రాల మూల్యాంకనం

**- డీఈవో రమేష్ కుమార్...**





ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 31 (మనం బ్యూరో): నేటి నుంచి పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల మూల్యాంకనం ఈ సంవత్సరం మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 23వ. తేదీ వరకు 23 రోజుల పాటు 1,72,190 ప్రశ్న పత్రాలను మూల్యాంకనం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూలులో ప్రశ్నా పత్రాలను మూల్యాంకనం చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు ఎక్కువ రోజులు జరుగుతున్నాయన్నారు. పదో తరగతి పరీక్షలను 34 రోజుల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగానే పదవ తరగతి పరీక్షల ప్రశ్నపత్రాల మూల్యాంకనం మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి నుంచి మొదటి విడత ఏప్రిల్ 1వ. తేదీ నుంచి తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితశాస్త్రంతో మూల్యాంకనం ఏప్రిల్ 9వ. తేదీ వరకు జరగనున్నట్లు డిఇఓ తెలిపారు. రెండో విడతలో ఏప్రిల్ 10 నుంచి 17వ. తేదీ వరకు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం సబ్జెక్టుల మూల్యాంకనం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. చివరగా మూడో విడతలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 23వ. తేదీ వరకు సాంఘిక శాస్త్రం ప్రశ్నపత్రాల మూల్యాంకనం నిర్వహించనున్నట్లు డిఇఓ తెలిపారు. ఇందుకోసం 92 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 554 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 162 మంది స్పెషల్ అసిస్టెంట్లను మూల్యాంకనానికి నియమించినట్లు డీఈవో తెలిపారు. ప్రతి సబ్జెక్టుకు ఇద్దరి చొప్పున 16 మంది ప్రత్యేక అధికారులుగా క్యాంప్ ఆఫీసర్ గా డీఈఓ రమేష్ కుమార్, అదనపు క్యాంప్ ఆఫీసర్ గా కురుమయ్య, ఎగ్జామినర్ రాజశేఖర్ రావు లు మూల్యాం కేంద్రానికి వ్యవహరించనున్నారు.

మూల్యాంకనం జరిగే లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బెంచీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసినట్లు డీఈవో తెలిపారు. మూల్యాంకనం ప్రక్రియ సజావుగా జరిగేలా, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రోజుకు 40 పేపర్లు మూల్యాంకనం ప్రతి సబ్జెక్ట్ ఉపాధ్యాయుడికి రోజుకు మూల్యాంకనం చేసేందుకు 40 పేపర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. మూల్యాంకనం చేయడానికి ఆర్డర్లు అందుకున్న ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరు కావాలన్నారు. అనధికారికంగా మూల్యాంకనం విధులకు హాజరు కాకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ హెచ్చరించారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం నిర్వహించినట్లు తెలిపారు.

# పెద్ద రథోత్సవంపై శ్రీరాముడు చూడముచ్చటగా..





**- శ్రీరామ నామస్మరణతో మారుమోగిన సిరసనగండ్ల**
**- ముక్కిడి పోచమ్మకు మొక్కులు**
**- వేలాది భక్తజనం మధ్య శ్రీరాముడు**
**- 80 ఏళ్ల వయసులో వృద్ధుల జంట దర్శనం**

చారకొండ,మార్చి31(మనం న్యూస్): చారకొండ మండలం సిరసనగండ్ల గ్రామం అయోధ్య నగర్(గుట్ట)లో శ్రీ సీతారామచంద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం మంగళవారం తెల్లవారుజామున పెద్ద రథోత్సవం(పెద్దతేరు)ను దేవస్థాన చైర్మన్ డేరం రామశర్మ,కార్యనిర్వహణ అధికారి స్వర్గం ఆంజనేయులు,మేనేజర్ నిరంజన్,అర్చకులు,పెద్దల సమక్షంలో రథోత్సవాన్ని ప్రారంభించారు.పెద్ద రథోత్సవం వేలాదిమంది భక్తజనం మధ్య దేవాలయాలకు దర్శనం ఇచ్చుకుంటూ దేవాలయాల వద్ద ప్రధాన అర్చకులు లక్ష్మణ్ శర్మ పూజలు నిర్వహించి,విజయవంతంగా శ్రీరామ నామస్మరణతో మార్మోగింది.తేరును లాగడానికి భక్తులు ఆసక్తితో ముందుకు వచ్చి తేరును లాగుతూ స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.విజయవంతంగా పెద్దతేరు సాగింది...

### ముక్కిడి పోచమ్మ అమ్మవారికి మొక్కులు

బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు మొదటగా ముక్కిడి పోచమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించి,ఆ తర్వాత శ్రీ సీతారాముల స్వాములవారిని దర్శించుకోని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి,అనంతరం కుటుంబ సమేతంగాగా సంపక్తి భోజనం చేసి మహిళలు ఆడపడుచులు జాతరలో రకరకాల వస్తువులను కొనుగోలు చేసి చూడముచ్చటగా ఇంటి ప్రయాణం పట్టారు.





### 80 ఏళ్ల వయసులో దర్శనం కోసం వృద్ధుల జంట

శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను తిలకించుటకు కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 80 ఏళ్ల వయసుగల వృద్ధుల జంట తన కుటుంబం తో పాటు ప్రతి ఒక్కరు క్షేమంగా ఉండాలని,ముక్కిడి పోచమ్మను దర్శించుకుని అనంతరం శ్రీ సీతారాముల దర్శించుటకు గుట్టపై బయలుదేరిన జంట'మనం న్యూస్₹ కంటపడింది.

### పోలీసు బందోబస్తు విజయవంతం

జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా పెద్ద రథోత్సవం విజయవంతంగా కొనసాగించి,శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా చారకొండ పోలీస్ ఎస్సై వీరబాబు ఆధ్వర్యంలో డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐలు, పోలీసు బలగాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పెద్ద రథోత్సవం విజయవంతంగా సాగింది.జాతర బ్రహ్మోత్సవాలలో వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు.పెద్ద రథోత్సవం పై ప్రధాన అర్చకులు లక్ష్మణ్ శర్మ,అర్చకులు గోపిశర్మ,వేణు శర్మ,ఆనంద శర్మ, అనంతశర్మ,భాస్కర్ శర్మ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యా - ప్రగతికి బాటలు

**మండల విద్యాధికారి అబ్దుల్ రహీం.**

ఊరుకొండ మార్చి 31 (మనం న్యూస్): స్థానిక మండల పరిధిలోని బొమ్మరాజు పల్లి జకినాలపల్లి ప్రాథమిక పాఠశాలలను మంగళవారం పర్యవేక్షణ చేసినటువంటి స్టేట్ రిసోర్స్ పర్సన్ లక్ష్మీనరసింహారావు జిల్లా స్థాయి బృందం స్థానిక మండల విద్యాధికారి అబ్దుల్ రహీం సందర్శించి పాఠశాలలో జరుగుతున్నటువంటి విద్యార్థుల వికాసాన్ని గూర్చి ఉపాధ్యాయులతో చర్చిస్తూ,ప్రాథమిక విద్య అనేది పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని,పాఠశాలల్లో విద్య ప్రమాణాలను మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి జిల్లాస్థాయి బృందాల పర్యవేక్షణ ఎంతో అవసరం అని,ఇటీవల మన ప్రాంతంలోనే ప్రాథమిక పాఠశాలలను జిల్లా స్థాయి బృందాలు పరిశీలించిన పనితీరు అభినందనీయమని, పాఠశాలలను కేవలం తనిఖీ మాత్రమే చేయకుండా, క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోవడమే ఈ బృందం యొక్క ప్రధాన లక్ష్యమని స్థానిక మండల



విద్యాధికారి అబ్దుల్ రహీం పేర్కొనడం జరిగింది. పాఠశాలల్లో అభ్యసన ఫలితాలు ఎలా ఉన్నాయో గమనించి అవసరమైన సూచనలు అందించారు. ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్న నూతన విద్యా సాంకేతిక ఆటపాటలతో కూడిన బోధనను వారు అభినందించారు. పాఠశాల గదులు ఆట స్థలం మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం విశేషం.విద్యార్థుల భాష నైపుణ్యాలు ప్రాథమిక గణిత సామర్థ్యాలను పరీక్షించి వారి ప్రగతిని మెచ్చుకున్నారు. సాధారణంగా తనిఖీ అంటే భయం ఉంటుంది.జిల్లా బృందం ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా మెలిగి,వారిలో నూతన ఉత్తేజాన్ని నింపారు.క్లిష్ట పరిస్థితుల్లో కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్న గ్రామీణ పాఠశాలల కృషిని వారు గుర్తించడం అభినందనీయమని, చక్కని నైపుణ్యానికి ప్రశంసలంటూ వ్యక్తపరిచారు.మా ఉపాధ్యాయుల స్ఫూర్తి కి గొప్ప ప్రేరణకు ప్రతీకనీ కొనియాడారు. జిల్లాస్థాయి బృందాలు ఇటువంటి పర్యటనలు ప్రాథమిక విద్యలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతాయని, లోపాలని ఎత్తిచూపటమే కాకుండా,బాగున్నా అంశాలను అభినందించే ధోరణి విద్యా వ్యవస్థలో సానుకూల మార్పులకు దోహదపడుతుందని ఇలాంటి బృందాలు ప్రోత్సాహంతో మన పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాయని కొనియడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి బృందం ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం శంకర్ స్కూల్ అసిస్టెంట్, బాలగోపాలం,స్థానిక ఉపాధ్యాయులు జగన్,రామకృష్ణారెడ్డి మహేష్,కవిత, లక్ష్మీదేవి,పాల్గొనడం జరిగింది.



## అంబేద్కర్ విగ్రహం కోసం స్థలం కేటాయించేటట్టు చూడండి

**ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహరాజుకు వినతిపత్రం అందజేసిన అంబేద్కర్ సంఘం నాయకులు**

బాలానగర్ : మార్చి 31 (మనం న్యూస్ ): బాలనగర్ మండల కేంద్రంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడంతో గత కొన్నేళ్ల నుండి ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించేందుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో స్థానిక మండల అధికారులు స్పందించి అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేసే విధంగా ఒత్తిడి తీసుకురావాలని ఎస్సీ ఎస్టీ, బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ కు లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని బాలానగర్ మండలం అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో మరొకచోట స్థల నిర్ధారణ కోసం రెవెన్యూ అధికారులను మండల అధికారులను వివరణ కోరగా స్పష్టమైన సమాధానం ఇవ్వడంలేదని, అందుకే తాము విషారదన్ మహరాజును ఆశ్రయించినట్లు తెలిపారు.

## వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

**పరమశివుడు, మహానంది స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు.....**

ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 31 (మనం బ్యూరో): బిజినపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో వెలిసిన శ్రీజేస్టా మాత సమేత శనీశ్వర స్వామి దేవాలయ 26వ. వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం మొదటి రోజు ప్రత్యేక పూజలు నవగ్రహ పూజలు నిర్వహించారు. బ్రహ్మసూత్రము గల





పరమశివునికి విశేషంగా మహన్యాస పూర్వకంగా రుద్ర అభిషేకాలు విశేష ద్రవ్యాలతో నిర్వహించారు. మహానందీశ్వర స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేక పూజలు చేశారు. సాయంత్రం సమయంలో ఆలయ చైర్మన్ గోపాలరావు దంపతులు, కంచే రాజేష్ దంపతులు వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి సామూహికంగా కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమటం విశ్వనాథ శాస్త్రి, ఆలయ అర్చకులు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీస్ శాఖకు ధన్యవాదాలు

**- సర్పంచ్ రామస్వామి,ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి**

**- సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి దేవస్థానం**

చారకొండ,మార్చి31(మనం న్యూస్): సిరసనగండ్లశ్రీసీతారామచంద్రస్వామి(జాతర)బ్రహ్మోత్సవాలకు సహకరించిఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్కడ కూడాప్రజలు ఇబ్బందులు పడడం కానీ లేకుండా,సరైనటువంటి వాహనాల పార్కింగ్ నియమ నిబంధనలు పెట్టి,మనుషుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు,అందరికీ అన్నివేళలా భక్తులకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,అనునిత్యం పర్యవేక్షిస్తూ బ్రహ్మోత్సవాలు ముఖ్యంగా (పెద్దరథము మహోత్సవాన్ని )విజయవంతం అయ్యేలా చూసినటువంటి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి సార్,సీఐ రఘువీర్ రెడ్డి,చారకొండ ఎస్సై వీరబాబు,సిఐలు,ఎస్సైలు, అదేవిధంగా మొత్తం పోలీస్ శాఖకు సిరుసనగండ్ల గ్రామ సర్పంచ్ కామెళ్ళరామస్వామి,ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డిలు సిరసనగండ్ల బ్రహ్మోత్సవాల తరఫున,గ్రామం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న

**క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన**



ఉప్పునుంతల, మార్చి 31 (మనం న్యూస్): మండలంలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులకుమొక్కజొన్న పంట తీవ్రంగా దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ నష్టపోయిన పంటలను పరిశీలించారు.మండలంలోని వెల్టూర్, తాడూరు గ్రామాల్లో వర్షం తో పాటు బలమైన ఈదురు గాలులు వీచడంతో కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట నేలకొరిగిందని రైతులు తెలిపారు. చేతికందిన పంట నష్టపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదురవుతున్నాయనివారువాపోయారు.ప్రాథమిక అంచనాల ప్రకారం వెల్టూర్ గ్రామంలో సుమారు 10 ఎకరాలు, తాడూరు గ్రామంలో 8 ఎకరాల మేర మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న పంటల వివరాలను సమగ్రంగా సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ వెల్లడించారు. ప్రభుత్వం నుంచి రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్తో పాటు వెల్టూర్ సర్పంచ్ చింతోజు వెంకటేష్, మండల విస్తీర్ణ అధికారి చిన్యా నాయక్, మాజీ ఎంపీటీసీ సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులు పేర్కొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించండి

**- సమస్యల పరిష్కారానికి ప్రజా భవన్ కు వెళ్లిన నాగర్ కర్నూల్ డైలీ వెజ్ వర్కర్స్**

**- బకాయి వేతనాలు చెల్లించండి**

**- పండగ పూట పస్తులు ఉంటున్న డైలీ వైస్ వర్కర్ల కుటుంబాలు**

**- సిఐటియు, డైలీ వేజ్ వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజావాణి నోడల్ ఆఫీసర్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ర్లకు వినతి**



అచ్చంపేట మార్చి 31 (మనం న్యూస్): గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని బకాయి వేతనాలు చెల్లించాలని టైం స్కేల్ అమలు చేయాలని కోరుతూ సిఐటియు మరియు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో ప్రజావాణి రాష్ట్ర నోడల్ ఆఫీసర్ దివ్య కి గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.ఎస్ సంతోష్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు జేఏసీ రాష్ట్ర, నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు సురేందర్ మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని కోరారు ఒక్కొక్క జిల్లాలో మూడు నుండి 12 నెలల వేతనాలు బకాయి ఉన్నాయని, నాగర్ కర్నూలు జిల్లాకు 8 నెలల బకాయి ఈ బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. రంగారెడ్డి, నల్గొండ, నాగర్ కర్నూల్, జిల్లాలలో వేతనాలకు బడ్జెట్ ఉన్నప్పటికీ ట్రెజరీ అధికారులు బిల్లులను తిరస్కరిస్తున్నారని దీనివల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ట్రెజరీ అధికారులతో మాట్లాడి బిల్లులను ఆమోదింప చేయాలని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ను సిఐటియు జేఏసీ నాయకత్వం కోరింది. 45 రోజుల సమ్మె సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తగ్గించి వేసిన జీతాల ఏరియర్స్ ను చెల్లించాలని వేసవి సెలవులకు సంక్రాంతి దసరా సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని అధికారులను కోరారు. ఈ సమస్యలపై స్పందించిన ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కి ఫోన్ చేసి ఈ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం నాయకత్వం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ను కలిసి సమస్యలపై చర్చించారు 33 కోట్ల రూపాయల అదనపు బడ్జెట్ కోసం ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపామని ఏప్రిల్ మొదటి వారంలో బడ్జెట్ వస్తుందని బకాయి వేతనాలు మొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. టైం స్కేలు ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తామని కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .ఆర్థిక శాఖ పోర్టర్ లో నమోదైన పేర్లలో ఆధార్ నెంబర్లు, కేవైసీ సమస్యలు పరిష్కారం చేసి వేతనాలు నిలిచిపోయిన కార్మికులకు తక్షణం వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ విషయమై ఇప్పటికే ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతోటి చర్చించామని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. బ్రహ్మచారి రత్నం రాజేందర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్ రాష్ట్ర నాయకులు మంగీలాల్, భాగ్యలక్ష్మి, పద్మ నరసింహారావు,వజ్జా స్వామి, సేవ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు బిజినపల్లిలో మెగా స్పెషలిస్ట్‌ల వైద్య ఆరోగ్య శిబిరం

**- మండల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి...**

**- వైద్యాధికారి డాక్టర్ పి.సృజన....**



ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 31 (మనం బ్యూరో): బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా స్పెషలిస్ట్ వైద్యులచే బుధవారం ఉచితంగా మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యా ధికారి డాక్టర్ పి.సృజన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిపుణులైన డాక్టర్లు గ్రామాలకు వచ్చి వైద్య శిబిరం ఏర్పాటు చేసినప్పుడు ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలు ఇచ్చిన వాటిని పాటిస్తూ చికిత్సలు తీసుకొని ఆరోగ్యకరమైన జీవితం గడపాలన్నారు. వైద్య శిబిరం నందు స్త్రీ వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, ఎముకలు /కీళ్ల వైద్య నిపుణులు,దంత వైద్యనిపుణులు,కంటి వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ మొదలగు వ్యాధులకు సంబంధించిన వైద్యులు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాధారణ ఆస్పత్రి నుంచి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని బిజినపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ ప్రత్యేక శిబిరంలో రోగులకు అన్ని రకాల మూత్ర రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారు. అనంతరం చికిత్స అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9490927816, 9441628160 లో సంప్రదించాలన్నారు.

## కాంగ్రెస్ నాయకుల వలసలు... బిఆర్ఎస్‌లో చేరికలు...

వెల్దండ మార్చి 31 (మనం న్యూస్ )మండల పరిధిలోని సిలోనిబావి తండా గ్రామపంచాయతీకి చెందిన పోచమ్మగడ్డ తండా గ్రామంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల వెంకటేష్ ల సమక్షంలో లచ్చిరామ్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గులాబీ కండువా కప్పుకుని బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేరుతున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం కలిసి పని చేస్తామని హామీ ఇచ్చారు.పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ నాయకులు ఆహ్వానిస్తూ, వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన వారిలో తూకరం నాయిక్, తిమ్యా నాయక్, హేమ్లా నాయక్, శ్రీనివాస్ నాయక్, రవి, మల్లేష్, అశోక్, వెంకటేష్ లతో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వనపర్తిలో బచ్ పన్ పాఠశాల

**-చిన్నారులకు చదువు, సంస్కారంతో పాటు మానవతా విలువలు నేర్పాలి.**
**-సొంత గడ్డపై శ్రీనివాస యాదవ్ కు ఎంతో మమకారం.**
**-బచ్ పన్ పాఠశాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



వనపర్తి మార్చి 31 (మనం ప్రతినిధి)వనపర్తికి చెందిన గ్రీన్ పార్క్ హోటల్ యజమాని మిరాసిపల్లి శ్రీనివాస యాదవ్ ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడినప్పటికీ తన సొంత గడ్డపై నివసించే చిన్నారులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించే ఉద్దేశంతో బచ్ పన్ పాఠశాలను వనపర్తిలో నెలకొల్పడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. హైదరాబాద్ లో తూనికలు కొలతల శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించిన శ్రీనివాస యాదవ్ సెక్రటేరియట్ లో ప్రత్యేక అధికారి హోదాలో కూడా విధులు నిర్వహించి స్వచ్ఛంద పదవీ విరమణ పొందారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్ తో పాటు శ్రీనివాస యాదవ్ కుమారులు, పాఠశాల యాజమాన్యం కలిసి నూతన బచ్ పన్ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల వ్యవధిలో వెయ్యి కోట్లు విద్యావ్యవస్థ బలోపేతం కోసం నిధులు తెచ్చానని, ఇప్పటికే వనపర్తిని విద్యా పర్తిగా ఇక్కడి ప్రజలు పిలుస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తోందని ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ లాంటి అనేక వాటిపై దృష్టి సారించి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విద్యాసంస్థలు ఉండేలా చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. అనంతరం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు పాఠశాల యాజమాన్యం సమకూర్చిన బుక్ మెటీరియల్ ను ఎమ్మెల్యే చేతులమీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ క్రాంతి గౌడ్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.





# వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకునే తగు చర్యలు

**- గ్రామసభలో తీర్మానం**




ఉప్పునుంతల, మార్చి 31 (మనంన్యూస్): వేసవి కాలంలో తలెత్తే నీటి సమస్యలను ముందుగానే అంచనా వేసి, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దాసర్లపల్లి గ్రామసభ కీలక నిర్ణయాలు తీసుకుంది. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థులందరి సహకారం అవసరమని సర్పంచ్ బొదనపల్లి రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం మండలంలోని దాసర్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో గ్రామంలోని వివిధ సమస్యలపై వార్డు వారీగా సమగ్ర చర్చ జరిగింది. ముఖ్యంగా వచ్చే రెండు నెలల్లో తలెత్తే మంచినీటి కొరతపై దృష్టి సారించిన సర్పంచ్, ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వలను సమర్థంగావినియోగించుకోవడం, బోర్లు, వాటర్ ట్యాంకుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనితెలిపారు.గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరచడంఅత్యవసరమని పేర్కొంటూ, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. అలాగే విద్యుత్ దీపాలు వెలగని ప్రాంతాల్లో వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకుసౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈసమావేశంలో ఆశా కార్యకర్తలసమస్యలు, గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరు వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించేందుకు ఆశా వర్కర్లు మరింత చురుకుగా పని చేయాలని సర్పంచ్ సూచించారు.

గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషిచేస్తామని, అందుబాటులో ఉండి సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ బొదనపల్లి రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి పనిచేయాలని ఆయన కోరారు.ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ పొన్నగంటి శంకర్, పంచాయతీ కార్యదర్శి పవన్, వార్డుసభ్యులు,ఆశాకార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పడే సమస్యలపైప్రజలుఅప్రమత్తంగాఉండి,పరిష్కారంలో భాగస్వాములు కావాలని సమావేశం ద్వారా పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రూ.10,000 కోట్లు ప్రయాణ ఛార్జీల ఆదా



అచ్చంపేట మార్చి 31(మనం న్యూస్): మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ. 10,000 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేస్తున్న సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ మహిళా మణులందరికీ శుభాకాంక్షలు...తెలిపే కార్యక్రమం అచ్చంపేట బస్ స్టాండ్ ఆవరణం లో నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న అచ్చంపేట శాసనసభ్యుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు భారీ ప్రయోజనం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు భారీగా లబ్ధి పొందుతున్నారు అన్నారు. ఈ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో, మహిళలు ఇప్పటివరకు దాదాపు ₹10,000 కోట్ల వరకు ప్రయాణ చార్జీలను ఆదా చేయడం జరిగింది ఈ పథకం వల్ల ముఖ్యంగా రోజువారీ ప్రయాణ ఖర్చులు గణనీయంగా తగ్గాయి. ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య కోసం మహిళల ప్రయాణం సులభమైంది అన్నారు. కుటుంబ ఆర్థిక భారం కొంత మేర తగ్గింది. అదేవిదంగా గ్రామీణ ప్రాంత మహిళలకు పట్టణాలకు వెళ్లే అవకాశాలు పెరిగాయి. ఈ విధంగా మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ దుర్గాప్రసాద్, గ్రంధాలయ నాగర్ కర్నూలు జిల్లా చైర్మన్ రాజేందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ డీసీసీ ప్రధాన కార్యదర్శి రామనాథం, నాయకులు, ప్రయాణికులు, ప్రజలు , కార్మికులు పాల్గొన్నారు...






# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**-ఎంపీడీవో రవీంద్రబాబు సేవలు చిరస్మరణీయం.**
**-శేష జీవితం ప్రజాసేవకు అంకితం చేయాలి.**
**-ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



వనపర్తి మార్చి 31 (మనం ప్రతినిధి) వనపర్తి ఎంపీడీవో రవీంద్రబాబు సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి కొనియాడారు. మంగళవారం ఆయన పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, తమ శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని కోరారు. అనంతరం రవీంద్రబాబు దంపతులకు శాలువాతో ఘన సత్కారం చేశారు. కార్యక్రమంలో సీఈఓ యాదయ్య, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, కొత్తకోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, పి ఆర్ టి యు నాయకులు వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు తప్పనిసరి వుండాలి

**- జిల్లా భూగర్భజల అధికారి దివ్య జ్యోతి....**

ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 31 (మనం బ్యూరో): వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని అదేవిధంగా తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా భూగర్భ జల అధికారి డి. దివ్య జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ... గ్రామాలు, పట్టణాల్లో భవిష్యత్తులో నీటి లభ్యత క్షీణించకుండా ఉండాలంటే వర్షపు నీటిని నేలలోకి చొరబడేలా చేసే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. అలాగే రైతులు తమ పొలాల్లో వర్షపు నీరు నిల్వకు ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.



ప్రస్తుతం జిల్లాలో సగటున ఐదు మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి ఎక్కడా తీవ్రమైన నీటి కొరత లేదన్నారు. అయితే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె చెప్పారు. కొత్తగా బోర్లు వేయించుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ముందుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. గృహ అవసరాలు లేదా వ్యవసాయ అవసరాల కోసం బోర్లు వేయించే ముందు భూగర్భ జల శాఖ ద్వారా సాంకేతిక పద్ధతిలో భూగర్భ జలాల స్థితిని పరిశీలించి సరైన బోర్ పాయింట్ గుర్తించి అనుమతి ఇవ్వబడుతుందని తెలిపారు. ఇలా చేయడం వల్ల బోర్లో నీరు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అనవసర ఖర్చులు, సమస్యలు నివారించవచ్చని పేర్కొన్నారు. భూగర్భ జలాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు. భూగర్భ జలాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని భూగర్భ జల శాఖను నేరుగా సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.



## డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు దాతల విరాళాలు

వెల్దండ మార్చి 31 (మనం న్యూస్ )వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు తమ వంతుగా అదే గ్రామానికి చెందిన పకాడి జగదీశ్వర్(బొల్లంపల్లి రేషన్ డీలర్) 15000/- రూపాయలు, వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక అధ్యక్షుడు దూళ్ళ సామెల్(గొల్లోనిపల్లి) 2000/- రూపాయలు, మండల మాదిగల ఐక్యవేదిక మాజీ ప్రధాన కార్యదర్శి తలారి జంగయ్య 1016/- రూపాయలను మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు పకాడి. శశి కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పకాడి రామస్వామి, పడాల వెంకటేష్,పకాడి అంజయ్య, పోలె అంజయ్య, పకాడి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు నిఘా నేత్రంలో సలేశ్వరం జాతర

- సలేశ్వరం జాతరకు పటిష్ట భద్రత
- 326 మంది పోలీసులతో బందోబస్తు..
- ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సమీక్ష

అచ్చంపేట మార్చి 31 (మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అటవీ ప్రాంతంలో జరిగే ప్రసిద్ధ సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు. మంగళవారం అచ్చంపేటలో అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులుతో కలిసి భద్రతా చర్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు.



ముఖ్య నిబంధనలు మరియు భద్రత గురించి పలు సూచనలు చేయడం జరిగింది. సలేశ్వరం జాతర దర్శన సమయం ఏప్రిల్ 1 నుండి 3 వరకు మాత్రమే భక్తులకు దర్శనానికి అనుమతి ఉంటుంది అని ఆ సమయంలో ఎలాంటి ఆలోచనయ సంఘటనలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సలేశ్వరం జాతర విధులకు మొత్తం 326 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా దర్శనానికి వెళ్లే భక్తులకు సూచనలు చేస్తూ ఇది డీప్ ఫారెస్ట్ (దట్టమైన అటవీ) ప్రాంతం కావడంతో భక్తులు రాత్రి వేళల్లో కాకుండా కేవలం పగటి సమయంలోనే దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడవిలో నడిచేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, వెంట తప్పనిసరిగా వాటర్ బాటిళ్లు ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సీఐ నాగరాజు మరియు సబ్ డివిజన్కు చెందిన పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అదునులో చికిత్స-కుదురులో ఆరోగ్యం

**శుభ్రమైన కొట్టం--లాభాల చుట్టం.**
**డా.పశు వైద్య నిపుణులు రాజేష్.**

ఊరుకొండ మార్చి 31(మనం న్యూస్): ఊరుకొండ మండల పరిధిలో మంగళవారం బొమ్మరాజు పల్లి జకినాలపల్లి గ్రామాలలో స్థానిక పశు వైద్య నిపుణుడా రాజేష్ ఆధ్వర్యంలో గాలి కుంట నివారణ టీకాల కార్యక్రమం గత వారం నుండి నిర్వహిస్తున్న సందర్భం విధితమే.దొడ్ల డైరీ ఉచిత పశు సంతానోత్పత్తి కార్యక్రమంలో జగినాలపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగిందని స్థానిక గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు మాట్లాడుతూ,పాడి పరిశ్రమను నమ్ముకున్న రైతులకు అండగా నిలుస్తున్న దొడ్ల డైరీ నిర్వహించిన ఉచిత పశు సంతునోత్పత్తి క్యాంపు అత్యంత ప్రశంసనీయమని స్థానిక రైతులు తెలియజేశారు. కేవలం పాలను సేకరించడమే కాకుండా, రైతుల ఆర్థిక అభివృద్ధిని కాంక్షిస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వారి సామాజిక బాధ్యతకు నిదర్శనమని, పశువులలో ఎదురయ్యే గర్భాధారణ సమస్యలను గుర్తించి,స్థానిక పశు వైద్య నిపుణులైన డా రాజేష్ ద్వారా తగిన చికిత్స అందించడం రైతులకు ఎంతో ఊరటని ఇచ్చిందని,పశువుల పోషణ దాణా యాజమాన్యం,వ్యాధుల నివారణ పై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా పాడి పరిశ్రమలు





లాభసాటిగా మారేలా కృషి చేయాలని దొడ్ల డైరీ రీజనల్ మేనేజర్ అంజిరెడ్డి రైతులకు భరోసా కల్పించారు. స్థానిక రైతులు బయట ప్రైవేటు ఆసుపత్రిలో వేరే రూపాయలు ఖర్చయ్యే వైద్య సేవలు మందులను ఉచితంగా అందించడం వల్ల పేద రైతుకు ఎంతో మేలు సకాలంలో తోడ్పాటు అందించడానికి అవకాశం ఉంటుందని దొడ్ల డైరీ మేనేజర్ తెలియజేయడం జరిగింది.వ్యాపార దృక్పథంతో కాకుండా, సేవా భావంతో దొడ్ల డైరీ వారు చేసిన ఈ కృషి,ఎంతోమంది పాడి రైతులకు భరోసా కల్పించింది.ఇలాంటి మరిన్ని క్యాంపులు భవిష్యత్తులో కూడా నిర్వహించి,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుకుంటున్న స్థానిక రైతులు.దొడ్ల డైరీ యాజమాన్యానికి సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు సర్పంచ్ కదిరి శేఖర్,రాజశేఖర్ ఉప సర్పంచ్,పశు వైద్య సిబ్బంది రాజేందర్ లావణ్య,తదితరులు పాల్గొనడం జరిగింది..

## నేడు కొల్లాపూర్ నియోజవర్గంలో మంత్రి జూపల్లి పర్యటన

- గ్రామాల సందర్శన.. మండల స్థాయి సమీక్ష...



ఉమ్మడి మహబూబ్ నగర్ మార్చి 31 (మనం బ్యూరో): పర్యాటక, సాంస్కృతిక, పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం చిన్నంబావి మండలంలో పర్యటించనున్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి సారించనున్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

**పర్యటన వివరాలు ఇలా..**

‘ ఉదయం 7 గంటలకు కొల్లాపూర్ నివాసం నుంచి మంత్రి బయలుదేరుతారు.

‘ గ్రామ సందర్శన: ఉదయం 9:15 నుంచి 9:45 వరకు చిన్న దగడ (దగడపల్లి), అనంతరం 9:45 నుంచి 10:45 గంటల వరకు అమ్మాయిపల్లి గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడతారు. సమీక్షా సమావేశం.. ఉదయం 11 గంటలకు పెద్దదగడలోని క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 1 గంట వరకు మండల స్థాయి అధికారులతో కలిసి ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్**
**ప్రజా సమస్యల పరిస్కారమే లక్ష్యం**
**జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్**

మహబూబ్ నగర్, 31మార్చి, (మనం ప్రతినిధి ): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమంతో ముందుకు వెళ్తున్నామని జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఇంటింటికి సిపిఐ కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది.అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుండి పదవ తేదీ వరకు జరిగే ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని,ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని అన్నారు. గెలుపు ,ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరము పనిచేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. ఇంటింటికి సిపిఐ లో భాగంగా సిపిఐ పార్టీ జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం ఏప్రిల్ 1వ తేదీ నుండి పదవ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ పేరుతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సిపిఐసాను భూతిపరులు ప్రజలు మద్దతు ఇచ్చి పార్టీ శ్రేణులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి .సురేష్ , కే .పద్మావతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాంద్ భాషా, జి.సత్యనారాయణ రెడ్డి , ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్ , రాజశేఖర్ , శేఖర్, పట్టణ నాయకులు సుందర్ రాజ్ , వీరేంద్ర కుమార్ , మల్లేశ్వరి ,రామేశ్వరి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 2న గ్రామ సభలు, వార్డు సభలు

**విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్, 31 మార్చి, (మనం ప్రతినిధి ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలను పెద్ద ఎత్తున విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలపై జిల్లా అధికారులకు మార్గనిర్దేశం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.వి.సి అనంతరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ఎం.పి.డి ఓ.లు ఎం.పి.ఓ లు మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సభలు, వార్డు సభల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రతి గ్రామపంచాయతీ, వార్డులో ప్రజలు అనుకూలమైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, వేసవి దృష్ట్యా నీడ



ఉండేలా గ్రామ పంచాయతీ కార్యాలయం,ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు .వేసవి లో ఇబ్బంది లేకుండా తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. గ్రామ సభలకు ఎమ్మెల్యేలు, ఎం.పి లు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. సభ ప్రారంభానికి ముందు జయ జయ హే తెలంగాణ గీతం ఆలపించి, సర్పంచ్ల ద్వారా స్వాగత ప్రసంగం నిర్వహించాలని,తర్వాత సి.ఎం.సందేశం ప్రజలకు



వినిపించేలా లాప్ టాప్,ప్రొజెక్టర్,ఎల్.ఈ.డి ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు

ప్రతి మండలం కు ఎం .పి.డి ఓ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎం . పి.డి.ఓ.లు పంచాయతీ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్,వి సి. ద్వారా గ్రామ సభలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణకు గ్రామ పంచాయతీ,వార్డ్ ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,కొత్త పథకాలు,లబ్ధిదారుల వివరాలు ఆయా శాఖలకు సంబంధించి సేకరించి మండల, గ్రామ వారీగా సమాచారం ఎం.పి.డి.ఓ లకు జడ్.పి.సి.ఈ.ఓ అంద చేయాలని సూచించారు. ఎం.పి.డి.ఓ లు పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామ సభల్లో చదివి వినిపించాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి పథకం బ్యాంకు లింకేజ్, వడ్డీ లేని రుణాలు, గృహ జ్యోతి,చేయుత పెన్షన్ లు,రైతు భరోసా,సన్న వడ్ల బోనస్,మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు,ఆయిల్ ఫాం, వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడించి, వారి అనుభవాలను పంచుకునేలా చూడాలని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జెడ్.పి.సి ఈ.ఓ వెంకట రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

# రేవల్లిలో గ్రామ సభకు సిద్ధం

**సర్పంచ్ టప్ప రాజయ్య అధ్యక్షత**

**వనపర్తి కలెక్టర్ ఆదేశాలతో రేవల్లిలో గ్రామ సభ**

రేవల్లి, మార్చి 31 (మనం న్యూస్): వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రేవల్లి గ్రామంలో ఏప్రిల్ 2న గ్రామ సభ నిర్వహించనున్నట్లు అధికారులు మంగళవారం తెలిపారు. ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ టప్ప రాజయ్య అధ్యక్షత వహించనున్నారు.

గ్రామ రైతు వేదిక వద్ద జరిగే ఈ సభలో ప్రభుత్వ అభివృద్ధి,




సంక్షేమ పథకాలపై సమగ్ర వివరాలు సంపూర్ణంగా ప్రజలకు తెలియజేయనున్నారు. ముఖ్యంగా రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్ వంటి పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించనున్నారు.

అలాగే గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలు, అవసరాలపై ప్రజల అభిప్రాయాలు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకునే విధంగా చర్చలు జరగనున్నాయి. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ టప్ప రాజయ్య మాట్లాడుతూ... గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను వెల్లడించుకోవాలన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

---

# వైద్య విద్యపై ఆసక్తి పెంచిన విద్యార్థుల క్షేత్ర పర్యటన

**నాగర్కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాల**

**సందర్శించిన ఉప్పునుంతల విద్యార్థులు**

ఉప్పునుంతల, మార్చి 31 మనం న్యూస్: విద్యార్థుల్లో వృత్తి విద్యపై అవగాహనపెంపొందించేందుకు ఉప్పునుంతల మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం నాగర్కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. ఈ పర్యటన వృత్తి విద్యా కోర్సులో భాగంగా నిర్వహించబడింది.

పర్యటనలో భాగంగా విద్యార్థులు వైద్య కళాశాలలోని అనేక విభాగాలను పరిశీలించి, వైద్య రంగంపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ముఖ్యంగా అనాటమీ మ్యూజియంలో మానవ శరీర నిర్మాణం, వివిధ అవయవాల పనితీరును ప్రయోగాత్మక నమూనాల ద్వారా తెలుసుకుని ఆసక్తి వ్యక్తం చేశారు.అలాగే మైక్రోబయాలజీ పాథాలజీ ప్రయోగశాలల్లో వివిధ రకాల బ్యాక్టీరియా, వైరస్ల గుర్తింపు విధానాలు, రక్త పరీక్షల నిర్వహణ గురించి వైద్యులు విద్యార్థులకు వివరించారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్లో శరీరంలో జరిగే రసాయన మార్పులు, మందుల ప్రభావం వంటి అంశాలపై అవగాహన






కల్పించారు.లైబ్రరీ మరియు లెక్చర్ హాల్స్ను సందర్శించిన విద్యార్థులు వైద్య విద్యార్థులు ఉపయోగించే పుస్తకాలు, డిజిటల్ తరగతి గదులను పరిశీలించి వైద్య విద్యలోని ఆధునిక విధానాలను తెలుసుకున్నారు. అనంతరం వైద్య కళాశాల ప్రొఫెసర్లు, వైద్యులతో ముఖాముఖి నిర్వహించగా, రోగులకు అందించే అత్యవసర చికిత్సలు, ప్రథమ చికిత్స ప్రాముఖ్యత, ఆసుపత్రి నిర్వహణ వంటి అంశాలపై విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పుస్తకాల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం లభించడం విద్యార్థుల్లో వైద్య వృత్తిపై గౌరవాన్ని, ఆసక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మంచి వైద్యులుగా ఎదగాలనే సంకల్పం విద్యార్థుల్లో కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, సతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, మల్లారెడ్డి, లక్ష్మణ్, రాజవర్ధన్ రెడ్డి, శ్యామల గౌరి, బిల్కిస్, కవితతో పాటు వృత్తి విద్యా ట్రైనర్లు జ్యోతి, అంజన్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పర్యటన విద్యార్థులకు వైద్య రంగంపై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు, వారి భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టతను తీసుకువచ్చిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

---

# వెల్దండ గురుకుల పాఠశాలలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

వెల్దండ మార్చి 31 (మనం న్యూస్ ) మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మరియు వారిలో ఆరోగ్య స్పృహను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. అదేవిధంగా విద్యార్థులలో రక్తహీనత సమస్యను గుర్తించడానికి అందరికీ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.శరీరానికి అవసరమైన పౌష్టికాహారం ప్రాముఖ్యతను తెలిపారు.



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పరీక్షల అనంతరం అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులు మరియు తగిన వైద్య సలహాలను అందించారు.

ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు డాక్టర్ సింధు (మెడికల్ ఆఫీసర్), డాక్టర్ రమణకుమార్ (వైద్యులు), డాక్టర్ కవిత (వైద్యులు), ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం , పర్యవేక్షణ అధికారి మురళీకృష్ణ , జహంగీర్ బి, లక్ష్మీకళ ఆరోగ్య కార్యకర్తలు, పుష్ప ఫార్మసీ ఆఫీసర్ అనిత ఆశా కార్యకర్త, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మహాలక్ష్మి పథకం ఘనత

**మహిళల నుంచి 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు.**

వనపర్తి, మార్చి 31 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం మహిళల జీవన విధానంలో విశేష మార్పు తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేసి కొత్త రికార్డు సృష్టించారని చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుంచి మహిళలు విస్తృతంగా బస్సు సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణాల ద్వారా మార్చి 29 నాటికి మహిళలు సుమారు రూ.10 వేల కోట్లను ఆదా చేసుకున్నారని వివరించారు. ఈ పథకం కేవలం ఉచిత ప్రయాణ సౌకర్యం మాత్రమే కాకుండా మహిళల ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా వారి సామాజిక, ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంచే కీలక కార్యక్రమమని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ఇది గొప్ప దిశానిర్దేశం అని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమం అనంతరం కలెక్టర్ పలువురు మహిళలను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మహిళలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా నియమకమైన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట మార్చి 31(మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు నియమితుల య్యారు. ఈ మేరకు బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. గత కొంతకాలంగా బీజేపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బాలరాజుకి, ఆయన రాజకీయ అనుభవం మరియు నియోజకవర్గంలో ఆయనకున్న పట్టును గుర్తించి పార్టీ ఈ కీలక బాధ్యతను అప్పగించింది.బీజేపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా నియామకంపై గువ్వల బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బీజేపీని బలోపేతం చేసేందుకు, ప్రజా సమస్యలపై పోరాడేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బాలరాజు నియామకం పట్ల అచ్చంపేట నియోజకవర్గ బీజేపీ శ్రేణులు, ఆయన అభిమానులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# మహాలక్ష్మి సంబరాలు

**మహిళలు అభివృద్ధి సాదించాలి : కలెక్టర్**

మహబూబ్నగర్, 31మార్చి, (మనం ప్రతినిధి ): మహిళల ఆర్థిక,సామాజిక భద్రత తో పాటు, సాధికారత కు మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం ఎంతో దోహదపడుతోందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహబూబ్నగర్ ఆర్టీసీ బస్టాండ్లో మంగళవారం నిర్వహించిన మహాలక్ష్మి సంబరాలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్.టి.సి బస్సుల్లో

ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. 2026 మార్చి 29 నాటికి సుమారు 290 కోట్ల మహిళల ప్రయాణాలు నమోదు కావడంతో పాటు రూ.10,000 కోట్ల బస్సు ఛార్జీల ఆదా రూపంలో మహిళలకు ప్రయోజనం చేకూరిందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలు పట్టణాలు, నగరాలకు సులభంగా చేరుకొని ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్యావకాశాలు పొందుతున్నారని చెప్పారు. ఈ సౌకర్యం ద్వారా వారు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుంటూ ఆదాయం పెంచుకుంటున్నారని, దీని వలన వారు ఆర్థికంగా బలపడటమే కాకుండా సామాజికంగా, విద్యా పరంగా కూడా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.

మహబూబ్నగర్ మేయర్ గుమాల మమత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. తాను మేయర్గా ఎన్నిక కావడం కూడా మహిళలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు.ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ నర్సింహులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మండల మహిళా సమాఖ్యకు ఒక్క ఆర్టీసీ బస్సు అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలిపారు. ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నారు తెలిపారు. ఇప్పటికే కొన్ని మండల మహిళా సామిక్యాలకు ఆర్.టి.సి బస్సులను అందించినట్టు తెలిపారు. మిగతా మండల మహిళా సమాఖ్యలకు కూడా త్వరలో బస్సులను కనిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టగా తెలిపారు. దీని కోసం ప్రభుత్వం రూ.4 కోట్ల వ్యయం చేయనున్నట్లు వెల్లడించారు.

మహబూబ్నగర్ ఆర్. టి. సి రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడిజిల్లలో 10 డిపోలలో 960 ఆర్. టి. సి బస్సులలో మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యం పొందుతున్నారని అన్నారు. దీని ద్వారా ఉమ్మడిజిల్లలో సుమారు రూ.1064 కోట్ల బస్సు ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 100 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని, కొత్త రూట్లలో బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీని ద్వారా మహిళలకు ఇంకా సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించవిధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

కార్యక్రమంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్న కొంత మంది మహిళలు తమ అనుభవాలను పంచుకున్నారు. సుశీల అనే వృద్ధ మహిళ మహబూబ్నగర్లో కూరగాయలు కొనుగోలు చేసి చెన్నారం గ్రామంలో విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజుకు సుమారు రూ.150 వరకు ఆదా అవుతున్నదని, దీనివల్ల తన జీవనోపాధి మెరుగుపడిందని ఆమె కృతజ్ఞతలు తెలిపారు.నవాబ్పేట్ మండలానికి చెందిన కల్పన అనే నర్సు ప్రతిరోజూ ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ మహబూనగర లో ఒక ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నానని అన్నారు. ప్రతి నెలా సుమారు రూ.3,000 వరకు ఆదా చేసుకుంటూ ఆ మొత్తాన్ని తన పిల్లల విద్య కోసం వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు మేయర్ జి. మమత, డి. ఆర్ .డి.ఓ నర్సింహులు, ఆర్టీసీ రీజినల్ డిపో మేనేజర్ సంతోష్ కుమార్, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు లక్ష్మీ ధర్మ, కవిత, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వాతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.











# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకండి

**-మునిసిపల్ కౌన్సిల్ ప్రతినిధులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచన.**
**-మునిసిపల్ సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవు.**
**-55.31 వార్షిక అంచనా బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం.**



వనపర్తి మార్చి 31 (మనం ప్రతినిధి) ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కౌన్సిల్ ప్రతినిధులు పనిచేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ మాధవి అధ్యక్షతన 2026-27 సవరించిన వార్షిక బడ్జెట్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత ఏడాది 53.85 కోట్ల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టగా ఈ ఏడాది 55.31 కోట్ల అంచనా తో బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం బడ్జెట్లో 10 శాతం నిధులతో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించి గ్రీన్ బడ్జెట్ గా కేటాయించినట్లు వారు తెలిపారు. 1/3 వ వంతు బడ్జెట్ ను పురపాలక సంఘంలోని వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలు, మురికివాడల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి మునిసిపాలిటీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. త్వరలో మునిసిపల్ సమావేశం ఏర్పాటు చేసి మునిసిపల్ శాఖలో ఇంజనీరింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారో ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు సభ ముందు ఉంచాలని హెచ్చరించారు. రోడ్ల పైన చిరు వ్యాపారం చేసుకునే వారికి నచ్చజెప్పి సమీకృత మార్కెట్ కు పంపించాలని సూచించారు. చైర్మన్ మాధవి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వార్డులకు సమాన నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ కమిషనర్ వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల అధ్యక్షుడిగా పుట్ట రామ్ రెడ్డి



వెల్దండ మార్చి 31 (మనం న్యూస్ ) మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా చల్లపల్లి గ్రామానికి చెందిన పుట్ట రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ముక్తాల శేఖర్, వైస్ ప్రెసిడెంట్లుగా గండికోట రాజు, రమేష్ గౌడ్ లు, మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, విజితారెడ్డిల సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది.

# పరిశుభ్రతతో అనారోగ్య సమస్యలను నివారించాలి

**పియులో సిపిఆర్ అవగాహన**

మహబూబ్ నగర్, 31మార్చి, (మనం ప్రతినిధి ): సిపి ఆర్ తో ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని పీయు లో జరిగిన అవగాహన కార్యక్రమం లో ప్రొఫెసర్లు వెల్లడించారు. మంగళవారము పాలమూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియము లో ఎన్ ఎస్ ఎస్ ఎల్ మరియు సుశ్రుత ప్రజా వైద్యశాల వారి సౌజన్యంతో సిపిఆర్ మరియు నెలసరి రుతు పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మరియు గౌరవ అతిథిగా డాక్టర్ ప్రతిభ పెనుమలి హాజరై ప్రారంభించినారు.ప్రొఫెసర్ జిఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యాలయంలో అకాడమిక్ ప్రోగ్రామ్స్ కాకుండా ఇలాంటి అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం చాలా సంతోషం అన్నారు ఇలాంటి సిపిఆర్ పై ప్రజల్లో అవగాహన కల్పించడం చాలా అవసరము అన్నారు భారతదేశంలో ప్రతి సంవత్సరము అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడంలో కీలకమైన కార్డియో పుల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) పద్ధతులపై అవగాహన లేక చాలామంది మరణిస్తున్నారని తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థిని విద్యార్థులు సిపిఆర్ పై అవగాహన పెంచుకొని మీరు ప్రజలని చైతన్యపరిచినట్లైతే మనకు మన బంధువులకు ఎప్పుడైనా ఇలాంటి సమస్య ఎదురైనప్పుడు వాళ్లు మన బంధువులను కాపాడుతారు అని తెలిపారు.డాక్టర్ అయతుల్లా డాక్టర్ జగదీష్ డాక్టర్ ఆదిత్య సిపిఆర్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేకంగా డెమో నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా మనిషి యొక్క ప్రాణాలను కాపాడాలని వివరించారు. డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థినిలు ముఖ్యంగా పాఠశాలల్లో సరైనటువంటి మరుగుదొడ్లు లేక మరొక మరుగుదొడ్లు ఉన్న సరైనటువంటి నీళ్లు లేక స్కూలు మానేస్తున్న సందర్భాలు ఉన్నాయన్నారు.ముఖ్యంగా నెలసరి పై ప్రజల్లో అవగాహన లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.ముఖ్యంగా గ్రామాలలో నెలసరి వచ్చినటువంటి బాలికలను ఇంటికి దూరంగా ఉంచి వారికి ఆహారం అందిస్తుంటారు. అది





సరైనటువంటి పద్ధతి కాదని తెలిపారు, అలాగే ఇంటిలో పెట్టే అటువంటి పచ్చళ్ళు నెలసరి వచ్చినటువంటి వారు తాకరాదని ఒకవేళ తాకితే పచ్చడి పాడవుతుందని నమ్మకం గ్రామాల్లో ఉందని కానీ శాస్త్రీయంగా పచ్చడి పాడవడానికి సాల్ట్ తక్కువ కావడం లేదా ఆయిల్ సరిపోకపోవడం లేదా నీళ్లు కలిసినప్పుడు పచ్చడి పాడవుతుందని తెలిపారు.మహిళలు నెలసరిలో కూడా ఉద్యోగాల్లో పనిచేస్తున్నారని అది వారికి ఎలాంటి ఆటంకం కాదని నెలసరి ద్వారా నెలసరి సమయంలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. శానిటరీ ప్యాడ్లను ప్రతి 4-5 గంటలకు మార్చాలి, దుస్తులను ఉపయోగిస్తే ఉతికి ఎండలో ఆరబెట్టాలి. జననేంద్రియాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్యాడ్లను టాయిలెట్లో పడేయకుండా పేపర్లో చుట్టి డస్ట్బిన్లో వేయడం ద్వారా ఇన్ఫెక్షన్లను, అనారోగ్య సమస్యలను నివారించవచ్చు అని అన్నారు.

ఈ సందర్భంగా డా. ప్రవీణ మాట్లాడుతూ, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ మరియు సుశ్రుత ప్రజా వైద్యశాల స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.సి పి ఆర్ ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు .

ఈ కార్యక్రమంలో సుశ్రుత హాస్పిటల్ డాక్టర్ ఆదిత్య, డాక్టర్ జగదీష్, డాక్టర్ ఆయతుల్లా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఎస్ రవికుమార్, డాక్టర్ ఎం గాలెన్న, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ ఎమ్. జ్ఞానేశ్వర్, డాక్టర్ ఏ.ఈశ్వర్ కుమార్, డాక్టర్ జి.చిన్నాదేవి, డాక్టర్ వెంకట రాఘవేంద్రర్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.